ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.01.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పశ్చిమ బెంగాల్‌లో ఈ రోజు గువాహటి – హౌరా మధ్య మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు.
2. ప్రజాస్వామ్య సంస్థలు పారదర్శకంగా, సమ్మిళితంగా, ప్రజలకు జవాబుదారిగా ఉన్నప్పుడు ఆ సంస్థలు పటిష్టంగా ఉంటాయని లోక్ సభ స్పీకర్ ఓమ్ బిర్లా అన్నారు.
3. 2024-25 సంవత్సరంలో రైతుల వ్యవసాయ అవసరాలను తీర్చడానికి రికార్డు స్థాయిలో ఎరువులను అందుబాటులో ఉంచినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది.
4. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా నిన్న ముంబైలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ జెయింట్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు విజయం సాధించింది.

-------------------------

**FUR. REV. PM-ASSAM WEST BENGAL**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి పశ్చిమ బెంగాల్‌లో గువాహటి – హౌరా మధ్య మొట్టమొదటి వందే భారత్ స్లీపర్ రైలును మాల్దా టౌన్ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి ప్రారంభిస్తారు. హౌరా – గుహవాటి మధ్య వందే భారత్ స్లీవర్ రైలును కూడా మోదీ వర్చువల్‌గా ప్రారంభిస్తారు. అనంతరం మాల్దాలో 3 వేల 250 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు రైలు, రహదారి మౌలిక ప్రాజెక్టులతో పాటు మరో నాలుగు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి

శంకుస్థాపన చేస్తారు. ఈ సాయంత్రం అస్సాంలోని గువాహటిలో బోడో సమాజం వారసత్వాన్ని చాటి చెప్పే చారిత్రాత్మక సాంస్కృతిక కార్యక్రమం 'బగురుంబా ధౌ 2026'లో మోదీ పాల్గొంటారు. రేపు అస్సాంలోని కాలియాబోర్‌లో 6 వేల 950 కోట్ల రూపాయలకు పైగా విలువైన కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టుకు భూమి పూజ చేస్తారు. రెండు కొత్త అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లను కూడా ప్రారంభిస్తారు.

**NSD**

------------------------

**PM-TOMORROW RALLY**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు మాల్డాలో బిజెపి చేపట్టే ర్యాలీలో పాల్గొంటారు. ఈ సందర్భంగా మాల్డా ప్రాంత ప్రజలతో ర్యాలీలో పాల్గొనేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు ప్రధానమంత్రి చెప్పారు. ప్రతిరోజు తృణమూల్ కాంగ్రెస్ (TMC) పార్టీ దుష్ప్రవర్తనకు సంబంధించిన  ఏదో ఒక ఘటన తెరపైకి వస్తుందని సామాజిక మాధ్యమ పోస్టులో మోదీ పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్  - TMCతో విసుగు చెందిందని, ఆ రాష్ట్ర ప్రజలు  బిజెపి నేతృత్వంలోని అభివృద్ధి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని మోదీ అన్నారు.

**NSD**

------------------------

**REV. BIRLA- CSPOC**

ప్రజాస్వామ్య సంస్థలు పారదర్శకంగా, సమ్మిళితంగా, ప్రజలకు జవాబుదారిగా ఉన్నప్పుడు ఆ సంస్థలు  పటిష్టంగా ఉంటాయని లోక్‌సభ స్పీకర్ ఓమ్ బిర్లా అన్నారు. నిన్న న్యూఢిల్లీలో ముగిసిన కామన్వెల్త్ స్పీకర్లు ప్రిసైడింగ్ అధికారుల సదస్సు CSPOC లో  ఓం బిర్లా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సును సమర్థవంతంగా నిర్వహించడంలో తోడ్పడిన  ప్రతినిధుల చురుకైన భాగస్వామ్యం ,ఉత్సాహం నిర్మాణాత్మక స్ఫూర్తిని  ఓం బిర్లా ప్రశంసించారు. పార్లమెంట్లను ప్రజా కేంద్రీకృతంగా,  సమర్థవంతంగా నిర్వహించాలని సమిష్టి ఆలోచన పై చర్చించేందుకు CSPOC  ఒక ప్రత్యేకమైన వేదికగా నిలిచిందని  ఓం బిర్లా పేర్కొన్నారు.

అనంతరం పార్లమెంట్ భవనం సముదాయంలో  భారతీయ గొప్ప ప్రజాస్వామ్య వారి సత్వాన్ని వృద్ధిని ప్రతిబింబిస్తూ ఏర్పాటుచేసిన హైటెక్ మల్టీమీడియా ఎగ్జిబిషన్ ను లోక్ సభ స్పీకర్ సందర్శించారు.

**NSD**

-------------------------

**VAISHNAW- DEEP TECH STARTUP**

కేంద్రీకృత విధానం, నిధుల ద్వారా భారత్ డీప్-టెక్ స్టార్టప్ వ్యవస్థ విస్తరిస్తున్నదని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈనాడు దేశంలోని 80 శాతం స్టార్టప్‌లు AI నేతృత్వంలో ఉన్నాయని, ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం ఇప్పటివరకు 23 అంకుర పరిశ్రమలకు మద్దతునిచ్చి ందని వైష్ణవ్ తెలిపారు. సెమికాన్ ఇండియా 2025లో సంస్థాగత నిధుల కోసం ఒక బిలియన్ డాలర్ల ఇండియా డీప్-టెక్ అలయన్స్ ను ప్రకటించారని మంత్రి చెప్పారు. లక్ష కోట్ల రూపాయల కార్పస్‌తో పరిశోధన అభివృద్ధి, నిధులు ఆవిష్కరణ సామర్థ్యాలను బలోపేతం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**EVE. JAISHANKAR - JAPAN EAM**

భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యం - పురోగతి పథంలో పయనిస్తోందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిత్సు మొటెగీతో కలిసి 18వ భారత్-జపాన్ వ్యూహాత్మక చర్చలకు సహ-అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైశంకర్... అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు ఉన్న నష్టాలను తగ్గించడంలో భారత్, జపాన్‌లకు అపారమైన సామర్థ్యం ఉందన్నారు. ఇరు దేశాలు ఆర్థిక సహకారం, సముద్ర భద్రత, కీలక ఖనిజాలు, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు, బహుపాక్షిక సహకారంతో సహా అనేక విస్తృత అంశాలపై ఇరువురు నాయకులు చర్చించారు.

**BYTE – JAISHANKAR**

**NSD**

-------------------------

**FERTILIZERS-2024-25**

కేంద్ర ప్రభుత్వం 2024-25 సంవత్సరంలో రైతుల వ్యవసాయ అవసరాలను సకాలంలో తీర్చడానికి రికార్డు స్థాయిలో ఎరువులను  అందుబాటులో ఉంచినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది. జాతీయ స్థాయిలో సుమారు 152.50 కోట్ల బస్తాల ఎరువుల అవసరమని అంచనా వేయగా, ప్రభుత్వం మొత్తం 176.79 కోట్ల బస్తాలను అందుబాటులో ఉంచినట్లు  మంత్రిత్వ శాఖ తెలిపింది.  దేశవ్యాప్తంగా ఉన్న  రైతులకు సహకారం అందిస్తూ, నిరంతరాయంగా వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టాలనే ప్రభుత్వ నిబద్ధతను ఇది ప్రతిఫలిస్తోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. రైల్వే అధికారులు, పోర్ట్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎరువుల కంపెనీల మధ్య సమన్వయంతో ఇది సాధ్యమైందని తెలిపింది. మంత్రిత్వ శాఖ - ఎరువుల కంపెనీలతో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించిందని, డిమాండ్, సరఫరాను నిరంతరం పర్యవేక్షించిందని, సరఫరాకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించిందని పేర్కొంది..

**NSD**

-------------------------

**FISHERIES CONFERENCE**

మత్స్య రంగం పురోగతిని సమీక్షించడానికి, భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడానికి మత్స్య శాఖ నిన్న న్యూఢిల్లీలో జాతీయ మత్స్య శాఖ కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన, మత్స్య  ఆక్వాకల్చర్ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి , ప్రధాన మంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ-యోజన పథకాల అమలును ఈ సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన  మత్స్య కార్యకలాపాలను సజావుగా అమలు చేయడానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సకాలంలో, సమర్థవంతంగా నిధుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని మత్స్య శాఖ కార్యదర్శి డాక్టర్ అభిలక్ష్ లిఖి అన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వాపార్క్ లు, క్లస్టర్ అభివృద్ధి వంటి మత్సరంగం

కార్యక్రమాలను కాలానుగుణంగా అమలు చేయాలని ఉద్ఘాటించారు. కాగా దేశ  నీలి ఆర్థిక వ్యవస్థ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడానికి జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రయత్నాలను సమన్వయం చేస్తూ మత్స్య రంగ కార్యక్రమాలను సమర్థవంతంగా, సమయానుకూలంగా అమలు చేయడం ఈ సమావేశం లక్ష్యం.

**NSD**

------------------------

**THEME VANDE MATARAM- REPUBLIC DAY**

ఈ సంవత్సరం కర్తవ్యపథ్‌లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాల చరిత్ర, భారతదేశ సైనిక శక్తి, సాంస్కృతిక వైవిధ్యాల అద్భుత సమ్మేళనంగా ఉంటాయి. నిన్న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ఈ వేడుకలు ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతతో పాటు జాతీయ గీతానికి ఒక విశిష్ట నివాళిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**NSD**

------------------------

**MEA- IRAN**

ఇరాన్‌లో ప్రస్తుత పరిస్థితిని భారత్ నిశితంగా గమనిస్తోందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. న్యూఢిల్లీలో విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆ దేశంలో నివసిస్తున్న భారతీయ పౌరుల ప్రయోజనాల కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి భారత్ కట్టుబడి ఉందని అన్నారు. ప్రస్తుతం ఇరాన్‌లో సుమారు తొమ్మిది వేల మంది పౌరుల్లో - ఎక్కువగా విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఇటీవలి కాలంలో ఇరాన్‌లోని పరిస్థితుల దృష్ట్యా భారతీయులు ఇరాన్‌ను సందర్శించవద్దని, అక్కడ ఉన్న భారతీయులు స్వదేశానికి తిరిగి రావాలని  ప్రభుత్వం సలహాలను జారీ చేసిందని జైస్వాల్ చెప్పారు.

**Byte- Randhir Jaiswal**

**NSD**

------------------------

**JAISHANKAR- FELLOWSHIP PROGRAMME**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో జరిగిన 6వ వార్షిక అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల ఫెలోషిప్ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా 39 దేశాల ప్రతినిధులతో జయశంకర్ సంభాషించారు. ఈ ఫెలోషిప్ కార్యక్రమాన్ని సుష్మా స్వరాజ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ సర్వీస్ నిర్వహించింది.ఈ కార్యక్రమంలో ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న విభిన్న భద్రతా సవాళ్లపై ప్రతినిధులతో తమ అభిప్రాయాలను పంచుకున్నారని, వాటిని పరిష్కరించడానికి ఆచరణాత్మక సృజనాత్మక దౌత్య విధానాలు కీలకమని, సామాజిక మాధ్యమ పోస్టులో జయశంకర్ పేర్కొన్నారు.

**NSD**

------------------------

**POLAND- DY. PM VISIT**

పోలాండ్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి రాడోస్లావ్ సికోర్స్కి ఈ రోజు నుండి మూడు రోజుల పాటు భారత్ లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా సికోర్స్కి రేపు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగే జైపూర్ సాహిత్య ఉత్సవానికి హాజరవుతారు. తమ పర్యటనలో భాగంగా సికోర్స్కి న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తో కూడా సమావేశం అవుతారు.

**NSD**

------------------------

**CRICKET - WPL**

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా నిన్న నవీ ముంబైలోని డాక్టర్ DY పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగిన మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు గుజరాత్ జెయింట్స్ ను 32 పరుగుల తేడాతో ఓడించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు నిర్దేశించిన 183 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, గుజరాత్ జెయింట్స్ 18.5 ఓవర్లలో 10 వికెట్ల నష్టానికి 150 పరుగులే చేసింది. గుజరాత్ జెయింట్స్ తరఫున భారతి ఫుల్మాలి 39 పరుగులు చేసి

అత్యధిక స్కోరు సాధించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున శ్రేయాంక పాటిల్ 5 వికెట్లు తీశారు.

**NSD**

------------------------

**SJ** **MP-I**

**17-01-2026**

**PM - VANDE BHARAT SLEEPER**

Prime Minister Narendra Modi will today flag off India's first Vande Bharat Sleeper Train between Howrah and Guwahati (Kamakhya) at Malda town railway station. He will also virtually flag off Guwahati - Howrah Vande Bharat Sleeper. The fully air-conditioned Vande Bharat Sleeper train is set to offer passengers an airline-like travel experience at economical fares. It will make long-distance journeys faster, safer, and more convenient. The Vande Bharat Sleeper train comprises 16 modern coaches with a total capacity of 823 passengers. Our correspondent reports that the service will be especially beneficial for common passengers, students, professionals, migrant workers, traders and religious pilgrims.

**(Voice Cast - Dipendra/Saklen)**

***"With the introduction of the sleeper version of the Vande Bharat Express, long-distance train travel in India is set to become faster, safer and more comfortable for common passengers. The Howrah-Guwahati route is among the most significant rail corridors in the country, supporting the daily movement of lakhs of passengers. The Vande Bharat Sleeper trains will offer a fast, modern and reliable travel option for passengers of West Bengal and Assam. The visits to major pilgrimage centres like Kalighat Temple and Kamakhya Devi Temple will become easier, safer and more convenient. The new Vande Bharat Sleeper on the Howrah-Guwahati route will significantly cut travel time compared to the current fastest service, the Saraighat Express. The Saraighat Express takes around 17 hours to cover the distance between Howrah and Guwahati, and in comparison, the Vande Bharat Sleeper will complete the same journey in just 14 hours. The reduced travel***

***time will give a boost to regional trade, tourism and employment, strengthening economic and cultural ties across regions.With Dipendra Kumar from Guwahati, Saklen Akhtar Akashvani News."***

**<><>DIPENDRA/0414HRS**

**SKS MP-II 16.01.2026**

**CRICKET - WPL**

In Women's Premier League (WPL) Cricket, Royal Challengers Bengaluru defeated Gujarat Giants by 32 runs at the Dr DY Patil Sports Academy in Navi Mumbai tonight. Chasing a target of 183 runs set by Royal Challengers Bengaluru, Gujarat Giants could manage to score 150 for 10 in 18.5 overs. Bharti Fulmali was the highest scorer for Gujarat Giants who made 39 off 20 balls. For Royal Challengers Bengaluru, Shreyanka Patil scalped 5 wickets.

Earlier, after being invited to bat first, Royal Challengers Bengaluru scored 182 for 7 in stipulated 20 overs, with Radha Yadav scoring highest 66 runs off 47 balls. Radha was well supported by wicket keeper Richa Ghosh who made 44 runs. For Gujarat Giants, Sophie Devine took 3 wickets and Kashvee Gautam 2 wickets. Radha Yadav was adjudged Player of the Match.

There are two fixtures for tomorrow. In the first match, UP Warriorz will lock horn with Mumbai Indians at Dr DY Patil Sports Academy in Navi Mumbai. The match will begin at 3:00 PM. In the second match, Delhi capitals will take on Royal Challengers Bengaluru at the same venue. The match will begin at 7:30 PM

**NET/2322 HRS**

**SJ MP-I 17.01.2026**

**JAISHANKAR- FELLOWSHIP PROGRAMME**

External Affairs Minister Dr S Jaishankar has interacted with representatives from 39 countries participating in the 6th Annual Disarmament and International Security Affairs Fellowship Programme in New Delhi. The fellowship programme was organised by the Sushma Swaraj Institute of Foreign Service. In a social media post, Dr Jaishankar said he exchanged views with the young fellows on the diverse security challenges facing the world and underlined the importance of pragmatic

and creative diplomacy to address them.

**<><>ANAND/ISHANI/0418**

**SJ MP-I 17-01-2026**

**BIRLA- CSPOC**

Lok Sabha Speaker Om Birla has said that democratic institutions can remain strong and relevant when they are transparent, inclusive, responsive and accountable to people. Mr Birla stated this during his valedictory address at the Conference of Speakers and Presiding Officers of the Commonwealth, CSPOC which concluded in New Delhi today. Mr Birla expressed deep appreciation for the active participation, enthusiasm and constructive spirit of all delegations, which made the Conference both meaningful and memorable. He observed that the discussions reflected the enduring relevance of CSPOC as aunique platform for collective reflection on making Parliaments more people-centric, accountable and effective.

**( BYTE-OM BIRLA)**

**https://x.com/i/broadcasts/1MnGnPlMBjjxO**

**Recalling the vision behind the establishment of CSPOC, 56 years ago, Lok Sabha Speaker said that the Conference was conceived to ensure continuous dialogue among democratic legislatures of the Commonwealth and to explore new ways of enhancing parliamentary efficiency and responsiveness. He stated that the 28th CSPOC had carried this legacy forward with renewed vigor and substance'**

This year the conference was held under the chairmanship of Lok Sabha Speaker Om Birla. In the valedictory session, he handed over the chairmanship of 29th CSPOC to the Speakerof the UK House of Commons, Sir Lindsay Hoyle, and wished him best for the success of the next CSPOC in London.The three day Conference of Speakers and Presiding Officers of the Commonwealth (CSPOC) concluded today in New Delhi with the renewed commitment to make democratic institutions more people centric. Later Mr Birla also visited a high tech multimedia exhibition - BHARAT ON THE MOVE organised at Parliament House Complex showcasing India's rich democratic heritage and its growth trajectory as world's fastest growing major economy. The exhibition was organised to showcase India's strides to becoming a developed nation by 2047 to the foreign delegates who

gathered at the Parliament of India to attend the 28th Conference of Speakers and Presiding Officers of Commonwealth.

**<> ANAND/SAKLEN/0413 HRS**

**SJ** **MP-I**
**17.01.2026**

**FERTILIZERS-2024-25**

The Central Government has ensured record availability of fertilizers for farmers during the year 2024-25 to meet their agricultural needs in a timely manner. The Chemical and Fertilizers Ministry said that against an estimated national requirement of about 152.50 crore bags of fertilizers, the government ensured a total availability of around 176.79 crore bags. The Ministry said that this surplus availability reflects the Government's strong commitment to supporting farmers and maintaining uninterrupted agricultural activities across the country. It said that this achievement was made possible through close coordination among the Railway authorities, Port authorities, State Governments, and fertilizer companies. The Ministry said that it held regular review meetings with fertilizer companies, continuously monitored demand and supply and resolved supply-related issues promptly. These proactive steps ensured that no region in the country faced a shortage of fertilizers.

**SAKLEN/0428**

**SJ** **MP-I** **17-01-2026**

**POLAND- DY. PM VISIT**

Deputy Prime Minister and Foreign Affairs Minister of Poland, Radosław Sikorski, will be on a three-day visit to India starting today. On Sunday, Mr. Sikorski is scheduled to attend the Jaipur Literature Festival in Jaipur, Rajasthan. While, on the final day of his visit, he will meet External Affairs Minister Dr. S. Jaishankar in New Delhi.

**<><><> VISHNU/0430/ HRS**

**SJ** **MP-I**
**17.01.2026**

**VAISHNAW- DEEP TECH STARTUP**

Union Minister for Electronics and IT Ashwini Vaishnaw has said that Bharat’s deep-tech startup ecosystem is expanding, driven by focused policy and funding support. In a social media post, the Minister said that today, 80 percent of India’s startups are AI-led. He added that Design Linked Incentive scheme under India Semiconductor Mission has supported 23 startups so far. The Minister also highlighted that for institutional funding, one billion dollar India Deep Tech Alliance was announced at Semicon India 2025. He noted that the Research Development and Innovation Fund, with a corpus of 1 lakh crore rupees, is also strengthening innovation capabilities.

**SAKLEN/0441/HRS**

**SKS NP-I**
**16/01/2026**
**FISHERIES CONFERENCE**

The Department of Fisheries today convened the National Fisheries Secretaries Conference to review progress and chart a future roadmap for the fisheries sector in New Delhi. The Conference reviewed the implementation of the Pradhan Mantri Matsya Sampada Yojana , Fisheries and Aquaculture Infrastructure Development Fund, and Pradhan Mantri Matsya Kisan Samridhi Sah-Yojana.

Secretary, Department of Fisheries, Dr. Abhilaksh Likhi said that timely and efficient fund utilisation must be prioritised by States and Union Territories to ensure smooth implementation of approved activities. He also emphasized on the need for a time-bound approach towards the development of Integrated Aquaparks, seaweed farming, Climate-Resilient Coastal Fishermen Villages, artificial reefs and cluster development. The Conference aimed at aligning national and State-level efforts, strengthening collaboration, and ensuring effective, time-bound implementation of fisheries sector programmes to advance India’s Blue Economy vision.<>**ANAND/SAUMYA/2217 HRS**

**SKS NP-I 16-01-2026**

**PM-TOMORROW RALLY**

Prime Minister Narendra Modi said that he is looking forward to being among the people of Malda and neighbouring areas during the BJP rally tomorrow. In a social media post, Mr Modi said that every passing day, some or the other instance of Trinamool Congress (TMC) misrule comes to the fore. He added that West Bengal is fed up with TMC and is all set to reject them. Mr Modi said that the people of the state want a development-oriented BJP government.<>

**SAKLEN/2218 HRS**

**SJ MP-I 17.01.2026**

**THEME VANDE MATARAM- REPUBLIC DAY**

This year's Republic Day Celebrations at Kartavya Path will be a unique blend of 150 years of the national song Vande Mataram India's military might and cultural diversity. Addressing a press conference in New Delhi yesterday, Defence Secretary Rajesh Kumar Singh said, the celebrations will mark a unique tribute to the national song alongside the vision of Atmanirbhar Bharat. More from our correspondent

**SHIVANG/0643 HRS**